తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

మంగళవారం, సెప్టెంబర్ 16, 2025 | సంపుటి-1 సంచిక-275 పేజీలు- 12

The Largest Readers Local Digital Daily




# పల్లెలకు రాని బస్సు?

కరోనా నుంచి కానరాని పల్లె వెలుగు




- ఇబ్బందుల్లో గ్రామీణులు
- ఉచిత బస్సు పట్టణ మహిళలకేనా ?
- ప్రైవేట్ వాహనాలే ఆధారం
- బస్సులు నడపాలని అధికారులకు విజ్ఞప్తులు

3

రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరుగుతున్నకొద్దీ పల్లెలకు ప్రజారవాణా దూరమవుతున్నది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కోసం మహాలక్ష్మి పథకాన్ని తెచ్చిన కాంగ్రెస్ సర్కారు.. రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచడమే లేదు. మహాలక్ష్మి పథకం ఆరంభమై 14 నెలలు పూర్తి కావస్తున్నా, దీనిని వినియోగించుకునే మహిళల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. గ్రామీణ ప్రాంతాల మహిళలకు మాత్రం పల్లెవెలుగు బస్సు సర్వీసులు అందుబాటులోకి రావడం లేదు. దీంతో బస్సుల్లో కిక్కిరిసి ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంటున్నది. పెరిగిన ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా పల్లె వెలుగు సర్వీసులను పెంచడంపై సర్కారు దృష్టి సారించడమే లేదు. ఉచిత ప్రయాణం అందించేందుకు వీలుగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల సంఖ్యను పెంచకుండా సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులను పెంచడంతో సర్వత్రా విమర్శలు ఎదురవుతున్నాయి. మరోవైపు మహాలక్ష్మి పథకం ప్రారంభానికి ముందు అందుబాటులో ఉన్న పల్లెవెలుగు బస్సుల సంఖ్య తగ్గినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పల్లెవెలుగు బస్సు సర్వీసుల తగ్గింపుపై మహిళా వర్గాల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతున్నది.

(ఝరాసంగం-సిరి న్యూస్)



# ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చొద్దు

- పాత అలైన్మెంట్ కొనసాగించాలి
- రైతులు నష్టపోకుండా చూడాలి
- మాజీ మంత్రి హరీష్ రావుని కలిసి కొండాపూర్ మండల రైతులు
- ట్రిబుల్ ఆర్ రైతులకు అండగా నిలుస్తాం
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

2

సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్): ఇష్టారీతిన ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి తమ కడుపు కొడుతున్నారని కొండాపూర్ మండలం గ్రామాల రైతులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో కలసి సోమవారం మాజీ మంత్రి హరీష్ రావుని కలిశారు. తమ భూములు కోల్పోకుండా, అలైన్మెంట్ లో మార్పులు చేసే విధంగా తమ పక్షాన ప్రభుత్వాన్ని నిలదీయాలని హరీష్ రావుకి రైతులు గోడువెల్లబోసుకున్నారు.

## స్వచ్ఛత ఉత్సవ్ ను.. విజయవంతం చేయాలి

- 17 నుండి అక్టోబర్ 2 వరకు కార్యక్రమాలు ..
- గ్రామాలలో, పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించడం
- పారిశుద్ధ సమస్య పరిష్కరించడమే లక్ష్యం..
- సంగారెడ్డి కలెక్టర్ పి.ప్రావీణ్య
- స్వచ్ఛత ఉత్సవ్ గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్

5






## పేద మధ్యతరగతి వారి కోసమే జీఎస్టీ తగ్గింపు

- దేశ ఆర్థిక వ్యవస్థపై కేంద్రం ఫోకస్
- జీఎస్టీపై అవగాహన సదస్సు
- బీజేపీ ఎంపీ రాఘునందన్ రావు

పన్ను భారాన్ని తగ్గించేందుకు కీలక నిర్ణయాలు

5

## సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

4

## సిగాచీ బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

- ఒకే విడతలో పూర్తి నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి
- 54 మంది మృతి చెందితే యాజమాన్యంపై ఎందుకు అరెస్ట్ చేయలేదు
- ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి
- టీజేఏసీ జిల్లా చైర్మన్ వై అశోక్ కుమార్

11



- పాత అలైన్మెంట్ కొనసాగించాలి
- రైతులు నష్టపోకుండా చూడాలి
- మాజీ మంత్రి హరీష్ రావుని కలిసి కొండాపూర్ మండల రైతులు
- త్రిబుల్ ఆర్ రైతులకు అండగా నిలుస్తాం
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

# త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చొద్దు

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్):** ఇష్టారీతిన త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి తమ కడుపు కొడుతున్నారని సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం గ్రామాల రైతులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో కలసి సోమవారం మాజీ మంత్రి హరీష్ రావు ని కలిసి తమ ఆవేదనను చెప్పుకున్నారు. తమ భూములు కోల్పోకుండా, అలైన్మెంట్ లో మార్పులు చేసే విధంగా తమ పక్షాన ప్రభుత్వాన్ని నిలదీయాలని, పాత అలైన్మెంట్ ని కొనసాగించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మాజీ మంత్రి హరీష్ రావు కి రైతులు గోడువెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు వారికి భరోసా ఇచ్చారు. రైతులు భూములు కోల్పోకుండా ప్రభుత్వాన్ని నిలదీస్తామని హామీ ఇచ్చారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ త్రిబుల్ ఆర్ రైతులకు అండగా నిలుస్తూ, అలైన్మెంట్ మార్చాలని రైతులకు అండగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్ )ప్రాజెక్టు అలైన్మెంట్ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిగా మారుస్తూ పేద రైతుల పొట్ట కొడుతుండటం దుర్మార్గం. కాంగ్రెస్ అనాలోచిత చర్యల వల్ల రైతులు పంట భూములను కోల్పోతున్న పరిస్థితి. పచ్చటి పొలాల గుండా అలైన్మెంట్ చేసి, రైతన్న నోట్లో మట్టి కొడుతున్నారు. రీజనల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ తో రేవంత్ రెడ్డి ఆడుతున్న ఆటలు పేద రైతులకు శాపంలా మారాయి. ఉత్తర భాగాన అలైన్మెంట్ మార్పు వల్ల సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం లోని గిరిమాపూర్, తుమ్మరపల్లి, అలియాబాద్, మారేపల్లి, రాంపూర్ తాండ, గోటిలగుట్ట తండా, మాచేపల్లి తండా, శివన్నగూడెం, గంగారం గ్రామాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ముఖ్యంగా ఈ గ్రామాల్లో ఎక్కువగా ఉన్న ఎస్టీ, ఎస్సీ బీసీ రైతులే అలైన్ మెంటు మార్పు తో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన రైతులే తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులు భూములు కోల్పోకుండా మొదటగా త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం గిర్మాపూర్ చేవెళ్ల మీదుగా ప్రతిపాదించింది. కాని రేవంత్ రెడ్డి మాత్రం తన స్వలాభం కోసం వికారాబాద్, పరిగి, కొడంగల్ మీదుగా ట్రిపుల్ ఆర్ మార్గాన్ని అష్టవంకరలుగా తిప్పుతూ పచ్చటి పొలాలను మాయం చేసే కుట్రకు తెరలేపారన్నారు. ఓఆర్ఆర్ నుండి త్రిబుల్ ఆర్ వరకు 40 కిలోమీటర్లు దూరం ఉండవలసి ఉండగా 23 కిలోమీటర్ల దూరంలో త్రిబుల్ ఆర్ ను ప్రభుత్వం చేపట్టింది. సొంత భూములకు మేలు కలిగేలా ముఖ్యమంత్రి అలైన్మెంట్ ను అడ్డగోలుగా మార్చడం దుర్మార్గం అని, గంగారం శివన్న గూడెం గ్రామంలోని పూర్తి భూమి కోల్పోయి గ్రామం మొత్తం నిర్వాసితులు అవుతున్నారు. ఇంతమంది రైతుల ఆవేదన రేవంత్ రెడ్డికి అర్థం అవడం లేదా అని ప్రశ్నించారు. ఒక ఊరికి ఊరే పూర్తిగా నీ ధన దాహానికి బలైతుంటే కనీసం నీకు దయలేదా..రేవంత్ రెడ్డీ అని అన్నారు. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకుల భూములు ఎక్కడ కూడా నష్టపోకుండా రైతుల పొలాలు మాత్రమే నష్టపోయేలా ప్రతిపాదించడం సిగ్గుచేటు అన్నారు. త్రిబుల్ ఆర్ ప్రాజెక్టును భవిష్యత్ అవసరాలకు అనుకూలంగా బి ఆర్ ఎస్ పార్టీ ప్రతిపాదించి రైతుల భూములు ఎక్కువగా నష్టపోకుండా అలైన్మెంట్ను చేస్తే, రేవంత్ రెడ్డి మాత్రం అందుకు భిన్నంగా ప్రవర్తిస్తున్నారు. ఎన్నికల ముందు ట్రిపుల్ ఆర్ ను తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత పేద రైతులను బలి చేస్తూ కాంగ్రెస్ నాయకుల భూములను కాపాడుతున్నది. ఇది కేవలం సంగారెడ్డి నియోజకవర్గ సమస్య కాదు. ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ విషయంలో ప్రభుత్వం నిస్సిగ్గుగా వ్యవహరిస్తూ ఇష్టారీతిగా అలైన్మెంట్ ని మారుస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటున్నది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ డివిజన్ పరిధిలో త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను ఓఆర్ఆర్ నుంచి 40 కిలోమీటర్లు బదులుగా 28 కిలోమీటర్లకు కుదించడానికి నిరసిస్తూ భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. మధ్య నుండి రోడ్డు వెళ్లడం వలన మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతున్నది. బాధితులు రెండు పంటలు పండించే పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నా ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. ట్రిపుల్ ఆర్ పేరిట వేలాది ఎకరాలు సేకరించే క్రమంలో పెద్దల కోసం ఆలైన్మెంట్ మార్చి పేద, మధ్యతరగతి కుటుంబాల పొట్టలుగొట్టే ప్రణాళికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. హెచ్ఎండీఏ అధికారిక వెబ్ సైట్ లో ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ వివరాలను యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, నల్లగొండ, మెదక్, మహబూబ్నగర్ జిల్లాల పరిధిలోని వివిధ మండలాల్లోని గ్రామాల్లో ఉన్న భూముల సర్వే నంబర్ల వివరాలతో ప్రభుత్వం ప్రచురించింది. ఇందులో ఎక్కువగా రైతుల భూములే కోల్పోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం వల్ల భూములు కోల్పోతున్న రైతులు అన్ని జిల్లాల్లో ఆందోళనకు దిగుతున్నారు. జీవనాధారమే లేకుండా పోతుందని కడుపుమండిన వేలాది మంది రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రోడ్లపై కొచ్చి నిరసనలు తెలుపుతున్నారు. పాత ఆలైన్మెంట్ మార్పును నిరసిస్తూ హైదరాబాద్-శ్రీశైలం హైవేపై మాలేపల్లి, పోలేపల్లి, సింగంపల్లి, సంకటోనిపల్లి రైతులు సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా ఆందోళనలకు దిగినా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదన్నారు. నాడు ఫార్మా సిటీ వద్దు అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారు. నాడు రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్పు అన్నారు. నేడు మాట మార్చి, నిర్బంధాల మధ్య భూసేకరణ కొనసాగిస్తున్నారు. రేవంత్ రెడ్డి.. మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్ధతా భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రియాంక గాంధీతో.. ట్రిపుల్ ఆర్ లో భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పించారు. కానీ, అధికారంలోకి రాగానే బాధితుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారు. వేధిస్తూ దాడులకు దిగుతున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి త్రిపుల్ ఆర్ ప్రాజెక్టుపై రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయండి. లేదంటే బాధితుల ఆగ్రహానికి గురికాక తప్పదు. తన స్వ లాభం కోసం అలైన్ మెంటు మారుస్తున్న రేవంత్ కు రాష్ట్రం తో పాటు రైతుల ప్రయోజనాలు పట్టడం లేదు. పదే పదే అలైన్ మెంట్ మారుస్తుండటంతో కేంద్ర ప్రభుత్వం ట్రిపుల్ ఆర్ ను తిరస్కరించే పరిస్థితి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ సొంత డబ్బులతో ట్రిపుల్ ఆర్ చేపడితే అది ఖజానా కు పెను భారం కాదా ? సొంత భూముల కోసం అలైన్మెంట్లు మార్చడం వల్ల వేలకోట్ల భారం రాష్ట్ర ప్రజలపై పడుతున్నది. అందిన కాడికి దోచుకోవడం కోసం త్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మారుస్తున్న తతంగం పై వెంటనే విచారణ జరగాలి. ట్రిపుల్ ఆర్ నిర్మాణం తన ఇంటి వ్యవహారం కాదని రాష్ట్రం ,రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టే చర్యలు ఆపక పోతే బీ ఆర్ ఎస్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామని, అదేవిధంగా, దక్షిణ దిక్కున 40 కిలోమీటర్లు పరిగణలోకి తీసుకున్నట్లుగానే, ఉత్తర భాగాన పరిగణలోకి తీసుకోవాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే ప్రభుత్వాన్ని నిలదీస్తాం.సమస్య పరిష్కరించే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది అని అన్నారు.

రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరుగుతున్నకొద్దీ పల్లెలకు ప్రజారవాణా దూరమవుతున్నది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కోసం మహాలక్ష్మి పథకాన్ని తెచ్చిన కాంగ్రెస్ సర్కారు.. రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచడమే లేదు. మహాలక్ష్మి పథకం ఆరంభమై 14 నెలలు పూర్తి కావస్తున్నా, దీనిని వినియోగించుకునే మహిళల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. గ్రామీణ ప్రాంతాల మహిళలకు మాత్రం పల్లె వెలుగు బస్సు సర్వీసులు అందుబాటులోకి రావడం లేదు. దీంతో బస్సుల్లో కిక్కిరిసి ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంటున్నది. పెరిగిన ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా పల్లె వెలుగు సర్వీసులను పెంచడంపై సర్కారు దృష్టి సారించడమే లేదు. ఉచిత ప్రయాణం అందించేందుకు వీలుగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల సంఖ్యను పెంచకుండా సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులను పెంచడంతో సర్వత్రా విమర్శలు ఎదురవుతున్నాయి. మరోవైపు మహాలక్ష్మి పథకం ప్రారంభానికి ముందు అందుబాటులో ఉన్న పల్లెవెలుగు బస్సుల సంఖ్య తగ్గినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పల్లెవెలుగు బస్సు సర్వీసుల తగ్గింపుపై మహిళా వర్గాల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతున్నది.




# పల్లెలకు రాని బస్సు?

## కరోనా నుంచి కానరాని పల్లె వెలుగు

### ఇబ్బందుల్లో గ్రామీణులు
### ఉచిత బస్సు పట్టణ మహిళలకేనా ?
### ప్రైవేట్ వాహనాలే ఆధారం
### బస్సులు నడపాలని అధికారులకు విజ్ఞప్తులు






**(ఝరాసంగం -సిరి న్యూస్)** ఆ గ్రామాలకు పల్లె వెలుగు బస్సు వస్తుందంటే ఒకప్పుడు ఆనందమే ఆనందం. కానీ అది ఇప్పుడు గతం అయింది. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించడం జరగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలవుతున్నప్పటికీ, గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు లేక ప్రజలు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడుతున్నారు. ఒకప్పుడు ప్రతి పల్లెకు ఉదయం, సాయంత్రం రెండు పూటలా బస్సు సౌకర్యం ఉండేది. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్, చిలేపల్లి, వనంపల్లి, సిద్ధాపూర్, చిలేపల్లి తాండ, బొజ్జ నాయక్ తాండ, దేవరంపల్లి, ప్యారవరం, ఈదులపల్లి, మేదపల్లి, కొల్లూరు, కృష్ణాపూర్, బిడకన్నె తదితర గ్రామాలకు ఆర్టీసీ బస్సులు రావడం లేదు. ఫలితంగా అక్కడి ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రత్యేకంగా సాయంత్రం 6 గంటల తరువాత పట్టణాల నుంచి గ్రామాలకు వెళ్ళేందుకు ఆటోలు కూడా అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### కరోనా నుంచి కనిపించని బస్సులు..

కరోనా కాలం నుండి ఇప్పటివరకు ఆర్టీసీ బస్సులు రాకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బర్దిపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో అక్కడి ప్రజలు బ్యాంకు, వైద్యం కోసం వెళ్లడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు. వనంపల్లి, సిద్ధాపూర్, చిలేపల్లి తాండ వాసులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు పథకం గ్రామీణ మహిళలకు చేరడం లేదని గ్రామీణ మహిళలు ప్రభుత్వాధికారులకు, ఆర్టీసీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని వివిధ తాండాలకు చెందిన విద్యార్థులను తల్లిదండ్రులు ఉదయం, సాయంత్రం బైకులు లేదా ఆటోల్లో తీసుకెళ్లి తీసుకొస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.





# సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- ఓపెన్ పరీక్షల నిర్వహణకు పటిష్ట చర్యలు
- వర్షాలకు దెబ్బతిన్న సీసీరోడ్లకు మరమ్మత్తులు చేపట్టి పునరుద్ధరించాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ సెప్టెంబర్ 15 (సిరిన్యూస్):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.



సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి 96 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని సంబంధిత శాఖాధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు.ప్రతి దరఖాస్తు పరిష్కార స్వభావాన్ని పిర్యాదుదారునికి తెలియ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు,జడ్పీ సీఈఓ ఎల్లయ్య,డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ పరీక్షల నిర్వహణకు పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిది, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్):** జిల్లాలో ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పక్కా ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్ ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బాలికల హై స్కూల్ ఆవరణలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశామని , తెలిపారు. ఈనెల 22 నుండి 28 వరకు ఈ పరీక్షలు 06 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు టెన్త్ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించినట్లయితే భవిష్యత్తులో ఉన్నత చదువులకు తోడ్పాటున అందిస్తాయని ప్రతి ఒక్కరూ పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఉన్నత చదువులతో ముందుకు వెళ్ళవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సీసీరోడ్లకు మరమ్మత్తులు చేపట్టి పునరుద్ధరించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్ 15 (సిరి న్యూస్):** వర్షాలకు దెబ్బతిన్న ముక్త భూపతిపూర్ బ్రిడ్జ్ సైడ్ డ్యామేజ్, మున్సిపాలిటీ పరిధిలో సిసి రోడ్లు పనులను తాత్కాలిక మరమ్మత్తుల ద్వారా పునరుద్ధరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ముక్త భూపతిపూర్ గ్రామంలో ఇరిగేషన్ చెరువు మరమ్మతు గురైన చెరువును పరిశీలించారు అనంతరం మెదక్ మున్సిపాలిటీ రైల్వే స్టేషన్ బ్యాక్ సైడ్ నాలుగో వార్డ్ లో వర్షాలు కారణంగా దెబ్బతిన్న సీసీ రోడ్లను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలకు ముక్త భూపతిపూర్ గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన బ్రిడ్జి సైడ్ డామేజ్ మరమ్మత్తు పనులను , మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ వర్షాల కారణంగా డంప్ యార్డ్ వద్ద దెబ్బతిన్న సిసీ రోడ్లను తాత్కాలిక మరమ్మతుల ద్వారా పునరుద్ధరించాలని ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డి.ఈ మహేష్, ఏఈ నితిన్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి వారి కోసమే జీఎస్టీ తగ్గింపు

- జీఎస్టీపై అవగాహన సదస్సు
- బీజేపీ ఎంపీ రాఘునందన్ రావు

సదాశివపేట. సెప్టెంబర్ 15. (సిరి న్యూస్) ముందుగా, మన దేశ ఆర్థిక వ్యవస్థను మరింత పారద ర్శకంగా, సమగ్రముగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ - వస్తు సేవల పన్ను పై అవగాహన కలిగించడానికి ఈ సదస్సు నిర్వహిస్తు న్నామని బిజెపి ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లా డుతూ మన దేశంలో ముందు చాలా రకాల పన్నులు ఉండేవి, ఎక్సైజ్, వేటి, సేల్స్ టాక్స్, సర్వీస్ టాక్స్ ఇవన్నీ వ్యాపారవేత్తలకు గందరగోళం, రెట్టింపు పన్ను భారాన్ని కలిగించేవి. ఇవన్నీ తొలగించి ఒక దేశం ఒక పన్ను, ఒక మార్కెట్ అనే లక్ష్యంతో జీఎస్టీ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పారదర్శకత పన్ను లు ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఎక్కడ ఖర్చవు తున్నాయి అన్నది స్పష్టంగా తెలుస్తుంది. భారతదేశం మొత్తం ఒకే మార్కెట్ వ్యాపారం చేయ దానికి సరిహ ద్దు రాష్ట్రాల సమస్యలు, పన్నుల అవాంత రాలు తగ్గిపో యాయి అన్నారు. డిజిటల్ ట్రాన్సాక్షన్స్ ప్రోత్సాహం చిన్న పెద్ద వ్యాపారాలు సాంకేతికతను వినియోగించు కునేలా మారాయి అన్నారు. పన్ను ఎగవేత తగ్గింపు బిల్లులు, రికార్డులు ఆన్లైన్ లో ఉండటం వల న మోసపూరిత లావాదేవీలు తగ్గాయి. సాధారణ పౌరు డికి ప్రయోజనం వస్తువులపై పన్నుల భారాన్ని తగ్గించ డమే లక్ష్యం. మన చిన్న వ్యాపారులు భయప డాల్సిన అవసరం లేదు. జీఎస్టీలో కాంపోజిషన్ స్కీమ్ ద్వారా టర్నోవర్ తక్కువ ఉన్న వారికి సులభమైన విధానాలు, తక్కువ పన్ను రేట్లు అమలు చేస్తున్నారు. ఇది వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వం ఒక్కటే జీఎస్టీని విజయవంతం చేయలేం, వ్యాపారవేత్తలు, పౌరులు కలిసి సహకరించాలి.




బిల్లులు తీసుకోవడం, ఇవ్వడం అలవాటు చేసుకుంటే అవినీతి తగ్గుతుంది, దేశ ఆర్థిక స్థితి బలపడు తుంది. జీఎస్టీ అనేది కేవలం పన్ను విధానం మాత్రమే కాదు, అది ఆర్థిక సంస్కృతి మార్పు.దేశం అభివృద్ధి చెందాలి అంటే ప్రతి ఒక్కరి సహకారం అవసరం.పన్ను చెల్లించడం అంటే దేశ భక్తి అనే ఆత్మబలం ప్రతి ఒక్కరి లో కలగాలన్నారు.మరి మనమందరం కలిసి కట్టుగా ఈ జీఎస్టీ విధానాన్ని విజయవంతం చేసి, భారతదేశాన్ని ఆర్థికంగా శక్తివంతమైన దేశంగా తీర్చిది ద్దుదాం.స్వదేశీ వస్తువులను వాడడం ద్వారా మన దేశ ఆర్థిక స్థితిగతులు మరింతగా పెరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ బిజెపి పార్టీ కోకన్వీనర్ కొవ్వూరి సంగమేశ్వర్ బిజెపి రాష్ట్ర నాయకులు నెమలికొండ వేణుమాధవ్ చంద్ర శేఖర్, తోట చంద్రశే ఖర రావు,జగన్, శ్రీశైలం యాదవ్, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

- 17 నుండి అక్టోబర్ 2 వరకు కార్యక్రమాలు ..
- గ్రామాలలో, పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించడం
- పారిశుద్ధ సమస్య పరిష్కరించడమే స్వచ్ఛత ఉత్సవ్
- స్వచ్ఛత ఉత్సవ్ గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్
- సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్య

# స్వచ్ఛత ఉత్సవ్ ను.. విజయవంతం చేయాలి

సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్): స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలోని స్వచ్ఛత ఈ సేవ 2025 లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతిష్టా త్మకంగా నిర్వహించనున్న స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛత హి సేవ 2025 స్వచ్ఛత ఉత్సవ్ గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాల విజయవం తం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు పట్టణా లలో ప్రజలకు పారిశుధ్యం పై విస్తృత స్థాయిలో అవగా హన కల్పించడం వ్యర్థాల తొలగింపు స్వచ్ఛ శ్రామికుల సంక్షేమం పర్యావరణహితమైన పండుగల ను ప్రోత్స హించడం, పరిశుభ్రమైన గ్రామాలు, పరిశుభ్రమైన భారత్ అనే సంకల్పం నెరవేర్చడం లక్ష్యంగా స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా రూపొందించిన కార్యక్ర మాలు ప్రతి గ్రామపంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.

## -స్వచ్ఛ ఉత్సవ కార్యక్రమంలో లక్ష్య యూనిట్లు మ్యాపింగ్ కార్యక్రమం

స్వచ్ఛ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటగా స్వచ్ఛత లక్ష్య యూనిట్లు మ్యాపింగ్ కార్యక్రమం చేప ట్టా లని ఇందులో జిల్లాలో పెద్ద మొత్తంలో పేర్కొన్న వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి ఎస్ హెచ్ ఎస్ 2025 పోర్టల్ లో భౌగోళిక స్థానం గుర్తించడం ఫోటోలు




ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయడం గుర్తించిన ప్రదేశాలలో శాశ్వ తంగా శుభ్రంగా ఉపయోగకరంగా మార్చేలా ఏర్పాటు చేయడం చేపట్టాలన్నారు. ఈ ఏడాది స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన కార్యకలాపాలు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛత లక్ష్య యూనిట్ల మ్యాపింగ్ - జిల్లాలో పెద్ద మొత్తంలో పేరుకు పోయిన వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి, ఎస్ హెచ్ ఎస్ 2025 పోర్టల్ లో భౌగోళిక స్థానం, ముందుమీద- తరువాతి ఫోటోలు, ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయాలి. ఈ ప్రదేశాలను శాశ్వతంగా శుభ్రంగా, ఉప యోగకరంగా మార్చాలి. పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలు హెల్త్ సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పర్యాటక ప్రాంతాలు ప్రార్థన మందిరాలు ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం. స్వచ్ఛ శ్రామికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం తోపాటు వారికి పిపిఏ కిట్లను పంపిణీ చేయడం వారికి సంబంధిత ప్రభుత్వ పథకాల లింకేజీలు అందించ డం నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్రత్యా మ్నాయ వస్తువులతో పర్యావరణహిత పండుగలు జరిపేలా ప్రజలకు అవగాహన కల్పించ డం, నదీ తీర ప్రాంతాల , చెరువు తీర ప్రాంతాలు శుభ్రత, స్వచ్ఛ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం, గ్రామాలలో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన నిర్వహించడం లాంటి కార్యక్ర మాలు చేపట్టాలి.

## స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన

స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం, స్వచ్ఛత ర్యాలీలు నిర్వహిం చడం, సైకిల్ యాత్రలు, స్వచ్ఛత ప్రమాణస్వీకారం, విద్యార్థుల కోసం చిత్రలేఖనం, వ్యాసరచన, నాటక పోటీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు నిర్వ హించాలి. స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీన ప్రచారం ప్రారంభించడంతో గ్రామాలలో పెద్ద ఎత్తున శుభ్రత కార్యక్రమాలు ప్రారం భించడం చేయాలన్నారు. సెప్టెంబర్ 25వ తేదీన ఒకరోజు ఒక గంట శ్రమదానం ప్రత్యేక డ్రైవ్ ను నిర్వ హించి ఈ డ్రైవ్ లో స్వచ్ఛ శ్రామికులను సన్మానించే కార్యక్రమం నిర్వహించాలన్నారు. జిల్లాలో ఈ స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేసే అందుకోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకో వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు . జిల్లాలో ఈ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నారు. ఇంటింటి ప్రచారం, డిజిటల్ & సోషల్ మీడియా ప్రచారం, స్థానిక భాషల్లో లోగోలు, బ్యానర్లు, క్రియేటివ్స్ వినియోగం జరుగు తుంది. సంస్కృతిక సారధి కళాకారుల ద్వారా గ్రామ స్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండలాలలో గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమాల వివరాలు ఏ రోజుకు ఆ రోజు తప్పనిసరిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సాయంత్రం 5 గంటల లోపు నివేదికలు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, చంద్రశేఖర్, మాధురి, నారాయ ణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ ఓ పద్మజారాణి, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారులు, పంచాయత్ రాజ్ అధి కారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పెంచాలి పేదల బ్రతుకులు గట్టెక్కించాలి




- ఆసరా పింఛన్ పెంపు చేయాలని డిమాండ్
- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తూప్రాన్ తహసీల్దార్ కార్యాలయం ముట్టడి
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ నేతృత్వంలో ర్యాలీ ధర్నా
- వెంటనే పింఛన్ పెంచాలంటూ నినాదాలు

**తూప్రాన్, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రంలో ఆసరా పింఛన్ పెంపు కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ నేతృత్వంలో వందలాది మంది పింఛన్ దారులు హైవే నుండి భారీ ర్యాలీగా బయలుదేరి తూప్రాన్ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "పింఛన్ పెంచాలి - పేదల బతుకులు గట్టెక్కాలి" అంటూ నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మార్మోగిపోయింది. ప్రస్తుత పరిస్థితుల్లో వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, ఇంతకుముందు ఇచ్చిన పింఛన్ సరిపోవడం లేదని పింఛన్ దారులు బాధ వ్యక్తం చేశారు. మాకు ఒక్కటే ఆదాయం అదే పింఛన్. అది పెంచకపోతే బతుకు భారమవుతుంది అని వారు తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెట్లపల్లి యాదగిరి మాదిగ మాట్లాడుతూ పేదల జీవనోపాధికి పింఛన్ పెంపు తప్పనిసరి. ప్రభుత్వం వెంటనే స్పందించి పింఛన్ మొత్తాన్ని పెంచకపోతే మరింత పెద్ద ఉద్యమాలు చేపడతాం అని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సర్గల పరశురాములు మాదిగ, కాలకంటి సత్యం మాదిగ, అర్గల శంకర్ మాదిగ, కృష్ణ మాదిగ తదితరులు మాట్లాడుతూ పింఛన్ లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. ముసలి వారు, దివ్యాంగులు, విధవలు అందరూ ఈ పింఛన్‌కే ఆధారపడుతున్నారు. కనీసం మానవత్వం దృష్ట్యా ప్రభుత్వం వెంటనే పెంచాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుడగ జంగం సుజాత, నాగరాణి, హుస్సేన్, లక్ష్మి, శివరాజు, పోచయ్య, అనిత, భూమయ్య తదితర పింఛన్ దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారంతా కలిసి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్ కార్యాచరణ కోసం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ మాట్లాడుతూ పింఛన్ పెంపుపై ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఉద్యమాలు చేస్తాం. అవసరమైతే చలో కలెక్టరేట్, హైదరాబాద్‌లో చలో అసెంబ్లీ కార్యక్రమాలకు పిలుపునిస్తాం" అని హెచ్చరించారు.

# హౌసింగ్ ఏఈకి సన్మానం

**చేగుంట సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** ఇంజనీరింగ్ డే సందర్భంగా చేగుంట మండల హౌసింగ్ ఏఈ రియాజ్ ను తాసిల్దార్ శ్రీకాంత్, ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్, అయితే పరంజ్యోతి, సంద్రగు రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ తో ఇద్దరు కూలీలకు గాయాలు

**నర్సాపూర్ సెప్టెంబర్ 16 (సిరి న్యూస్) :** నర్సాపూర్ పట్టణ కేంద్రంలో విద్యుత్ షాక్ తో ఇద్దరు కూలీలు గాయాలు పాలయ్యారు స్థానికుల కథనం ప్రకారం నర్సాపూర్ ఫైర్ స్టేషన్ సమీపంలో విద్యుత్ తీగలు లాగుతున్న సమయంలో ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో ఒక్కసారిగా ఇద్దరు కూలీలు పడిపోయారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలో ఉన్న ఫైర్ సిబ్బంది స్థానికులు స్పందించి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం సూరారంలో ఉన్న ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించడం జరిగింది. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం విద్యుత్ నియంత్రణ కోసం ఎల్ సి తీసుకున్న ఈ ప్రమాదం జరిగిందని విద్యుత్ సరఫరా ఎలా జరిగిందో తెలియడం లేదని విద్యుత్ ఇబ్బంది తెలియజేశారు ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు



# స్థానిక సంస్థలకు సిద్ధంగా ఉండాలి

- మహేష్ కుమార్ గౌడ్
- కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో సముచిత న్యాయం
- ఆంజనేయులు గౌడ్



**నర్సాపూర్, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్) :** పీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అనంతరం మాట్లాడుతూ పార్టీ గ్రామ, మండల, జిల్లా కమిటీలను త్వరలో ప్రకటిస్తామని పనిచేసేవారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. మెదక్ జిల్లాలోని 21 మండల ,మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మండల అనుబంధ సంస్థల పనితీరుపై మహేష్ కుమార్ గౌడ్ ఆరాధిశారు. త్వరలో స్థానిక ఎన్నికలు రాబోతున్నాయని, కష్టపడిన వారికే న్యాయం దక్కుతుందని అన్నారు. మీరు నాయకుల కోసం కష్టపడి గెలిపించారు స్థానిక ఎన్నికల్లో మీ కోసం నాయకులు కష్టపడి గెలిపించుకుంటారు' అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి వాడకు అభివృద్ధి లక్ష్యంతో పాలనను కొనసాగిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేస్తూ ప్రజలందరికీ అండగా ఉంటూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ తమ గ్రామాలలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు ప్రజల మద్దతు ఉండేలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# చేగుంటలో ఎమ్మార్పీఎస్ ఆందోళన

**చేగుంట సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** చేగుంట మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించి, తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ వి హెచ్ పి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ - గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పింఛన్ దారులందరికీ పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడిచినా ఆ హామీ నెరవేర్చక ప్రజలను మోసం చేస్తున్నారు" అని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు, చేయూత పొందుతున్న పెన్షను దారులు, ఒంటరి మహిళలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టే పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వికలాంగులు, పెన్షనుదారులు, మహిళలు పాల్గొన్నారు.



# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**చేగుంట సెప్టెంబర్ 15 (సిరి న్యూస్):** చేగుంట ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎన్నికైనటువంటి వారిని ఘనంగా సన్మానించిన ఎంపీడీఓ చిన్నారెడ్డి, ఎంఈఓ నీరజ, తాసిల్దార్ శ్రీకాంత్, వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రాముఖ్యమైనదని, దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మింపబడుతుందని అన్నారు. మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదట ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి అంచలంచలుగా ఎదిగి రాష్ట్రపతిగా అయి ఆ వృత్తికి వన్నెతెచ్చిన మహానుభావుడు అని అన్నారు. తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడు తూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది, అపూర్వమైనది, అన్నిర్వచనీయమైనది, అన్ని వృత్తులను తయారు చేసే ఏకైక వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులు ఎన్నికైన ఉపాధ్యాయులు ఎం అనిత, ఎం శ్రీవాణి, ఎన్. సంతోషి, ఎన్ ధనుంజయ, కే సునీత, పి భవాని, ఎస్.బి.ఆర్ సరస్వతి, ఎంఏ నయీమ్, జీ.శారద, సౌజన్య, రమ్యశ్రీ, ఆర్ సత్యనారాయణ, కే విజయేందర్ రెడ్డి, టి రాములు, కే మురళీకృష్ణ, బి శంకర్రావు, పి ఊర్మిళ, టి ఎల్లయ్య, వి కిషన్, జిల్లా అవార్డు గ్రహీతలు జీ రాధా ఎన్. శంకర్ , ఎం శ్రీలత,మరియు సి అర్ పి రమేష్, ప్రవీణ్, వినోద లను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిజిహెచ్ఎంలు , అమర్ శేఖర్ రెడ్డి, చంద్రకళ, కృపాకర్ రెడ్డి, కృష్ణారావు, ఉపాధ్యాయుల సంఘాల నాయకులు, కే. పెంటా గౌడ్, గజగట్లనాగరాజు, మణిరామ్, రావుల వెంకటేష్, నరసింహారావు, మల్లికార్జున్, మనోహర్రావు, తిరుపతి రెడ్డి, నగేష్, తంగేళ్లపల్లికి కృష్ణమూర్తి, బాల పోచయ్య, రాజశేఖర్, వివిధ సంఘాల నాయకులు, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్,పాండు, వెంకట్రాంరెడ్డి, విట్టల్ రెడ్డి, , సలీం, రమ, వనిత, సుధాకర్, సిద్దిరాములు, యాదగిరి, చల్ల రామకృష్ణ, శ్రీనివాస్, పరశురాం రమాదేవి, , తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలు



**మెదక్ సెప్టెంబర్15(సిరిన్యూస్) :** మెదక్ స్టేడియంలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి 14 సంవత్సరాలు లోపు బాలబాలికలకు కరాటే పోటీలు అటహాసంగా జరిగాయని ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నాగరాజు తెలిపారు.ఇందులో మెదక్, సిద్దిపేట,సంగారెడ్డి జిల్లాల నుండి 85 మంది బాలురు 75 మంది బాలికలు మొత్తం160 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన11 మంది బాలికలు 10 మంది బాలురు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి నాగరాజు పి ఈ టీల సంఘం కార్యదర్శి శ్రీనివాసరావు,శ్రీధర్ రెడ్డి,పీడీలు ప్రతాప్ సింగ్ మాధవరెడ్డి,పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచారం 20 ఏళ్ల జైలు శిక్ష



**పెద్ద శంకరంపేట సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** ఎనిమిది సంవత్సరాల బాలికపై అత్యారం చేసిన నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ ఫోక్స్ న్యాయమూర్తి నీలిమ తీర్పు ఇచ్చినట్లు ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు.. పెద్ద శంకరంపేట మండలం మడ్చెట్ పల్లి గ్రామానికి చెందిన తలారి మోహన్ గ్రామానికి చెందిన 8 ఏళ్ల బాలికపై చాక్లెట్ ఆశ చూపి2020 లో అత్యాచారం జరపగా అప్పట్లో ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు కాగా మెదక్ జిల్లా స్పెషల్ కోర్టు కేసు విచారణ చేపట్టి తలారి మోహన్ దొషిగా తేలుస్తూ నిందితుడికి 20 సంవత్సరాల కారాగార శిక్ష ఐదువేల జరిమానా విధించినట్లు పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు..

# సునీతా రెడ్డి చొరవతోనే పవర్ బూస్టర్

- **ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణుల కృతజ్ఞతలు**



**కౌడిపల్లి సెప్టెంబర్ 15 ( సిరి న్యూస్):** నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతోనే 50 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ తిరిగి కౌడిపల్లి సబ్ స్టేషన్ కు చేరుకుందని దీంతో మూడు మండలాల రైతులకు మేలు జరుగుతుందని పవర్ ట్రాన్స్ఫార్మర్ తిరిగి రప్పించినందుకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి కౌడిపల్లి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు కౌడిపల్లి మండల కేంద్రంలో సోమవారం మాట్లాడుతూ... మండల కేంద్రంలో 50 యం వీ ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్( బూస్టర్)ను సదాశివపేటకు తరలించగా సునీత లక్ష్మారెడ్డి కౌడిపల్లిలో ధర్నా చేపట్టడంతో తిరిగి కౌడిపల్లి సబ్ స్టేషన్ లో బిగించడం జరుగుతున్నది దీనికి సహకరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి కౌడిపల్లి మండల పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డి సి మాజీ చైర్మన్ చిలుముల దుర్గా రెడ్డి , అధ్యక్షుడు బీస పురుషోత్తం ,ఉపాధ్యక్షుడు సంగప్ప, యువజన అధ్యక్షులు మంగలపర్తి సందీప్ కుమార్ ,ఉపాధ్యక్షులు ఒబాలాషి మల్లికార్జున్ గౌడ్ , యావ నాయకులు పోల నవీన్ కుమార్ ,బచ్చల నవీన్ కుమార్, పార్టీ వెల్మకన్నా ,దేవులపల్లి అధ్యక్షులు రవి సాగర్ యాదుల్, , మాజీ ఎంపిటిసి గొర్రె రవి తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్, సెప్టెంబర్ 16 (సిరి న్యూస్) :** నర్సాపూర్ పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం సమీపంలో విద్యుత్ మరమ్మత్తు పనులు చేస్తుండగా సిబ్బందికి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో తీవ్రంగా గాయపడ్డారు. వారిని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఆసుపత్రికి వెల్లి గాయపడిన విద్యుత్ సిబ్బందిని పరామర్శించారు.బాధితులకు ర్శించారు.బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సంబంధిత ఉన్నతాధికారులు వైద్యులతో ఆయన మాట్లాడారు. అవసరమైతే ప్రత్యేక వైద్య సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



# రైతులు ఆసక్తి పెంచుతున్న డ్రోన్ల పిచికారి



**పెద్ద శంకరంపేట సెప్టెంబర్ 15 (సిరిన్యూస్)** పెద్ద శంకరంపేట మండలంలో డ్రోన్ ల ద్వార పంటలకు రసాయన మందులు పిచికారి చేయడానికీ రైతులు ఆశక్తి చూపుతున్నారు. దానిలో బాగుగా బూరుగుపల్లికి చెందిన మల్లికార్జున ఎరువులు దూకనుదారుడు రవి దీని కొనుగోలు చేయడమైనది దీని ద్వారా ఒక ఎకరన్ని 5 నిమిషాల్లో పిచ్చికారి చేసుకోవచ్చు , టెంకటిలో కొత్త రాజు ప్రత్తి పంటకు పిచ్చికారి చెయ్యడం జరిగింది వ్యవసాయంలో డ్రోన్‌లను పంటలను పర్యవేక్షించడానికి, క్రిమిసంహారకాలు మరియు ఎరువులను చల్లడానికి, నేల ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి, విత్తనాలు వేయడానికి, నీటిపారుదల నిర్వహించడానికి, మరియు మందలను పర్యవేక్షించడానికి ఉపయోగిస్తారు. ఈ సాంకేతికత ద్వారా పంటల దిగుబడిని పెంచడం, ఖర్చులను తగ్గించడం, మరియు వ్యవసాయ పద్ధతులను మరింత సమర్థవంతంగా, స్థిరంగా చేయడం సాధ్యమవుతుంది.

**వ్యవసాయంలో డ్రోన్‌ల ఉపయోగాలు:**

మందులు, ఎరువులు మరియు నీటిని డ్రోన్‌ల ద్వారా నేరుగా పంటలపై, ముఖ్యంగా ఎత్తులో ఉన్న లేదా కష్టసాధ్యమైన ప్రాంతాలలో చల్లవచ్చు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు అఖిల్. వినీత్

# ప్రాజెక్టుకు ఇప్పటికే భూములు ఇచ్చాం

- గ్రామ పర్యావరణంపై అధ్యయనం చేయలేదు
- మార్కెట్ రేటును సవరించకుండా నోటిఫికేషన్ ఇయ్యడం చట్ట వ్యతిరేకం
- ఎల్గోయి గ్రామ నిమ్జ్ రైతులు




**ఝరాసంగం, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** ప్రభుత్వం మా భూములలో ప్రతిపాదించిన నిమ్జ్ ఏర్పాటు ప్రజా ప్రయోజనం కాదని మేము బలంగా నమ్ముతున్నామని ఎల్గోయి భూ బాధిత రైతులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో డిప్యూటీ తహసిల్దార్ కరుణాకర్ రావుకు 195.13 ఎకరాల భూమి సేకరణకు సంబంధించి రైతుల అభ్యంతర దరఖాస్తును అందించారు. ప్రతిపాదిత పరిశ్రమలు పెట్టడానికి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నంత భూమి కూడా అవసరం లేదని, అంత వ్యవసాయ భూమిని ఇప్పటికే 12,635.14 ఎకరాల భూముల సేకరణకు ప్రతిపాదనలు పెట్టుకున్న విషయం తెలిసిందే. మా గ్రామంలోనే ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కింద దాదాపు 1800 ఎకరాలకు పైగా భూములు తీసుకున్నారు. గత 8 సంవత్సరాల క్రితం తీసుకున్న భూములలోనే ఇప్పటివరకు ఎలాంటి పనులు చేయలేదు.కావున ఇది ప్రజాప్రయోజనం కాదు చట్ట వ్యతిరేకం అని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు మాలో కొంతమంది భూములు తక్కువ నష్టపరిహారంతో ఇచ్చారు.ఆ భూములలోనే ఏం చేయలేదని,మళ్లీ కొత్తగా భూములు తీసుకోవడం అన్యాయమన్నారు.ఈ భూములే మాకు జీవనాధారమని, వీటిని తీసుకోబోమని గతంలో హామీ ఇచ్చారన్నారు.ఇప్పటికే సేకరించిన భూమికి అదనంగా మాభూమి అవసరమా? అదనంగా సేకరిస్తున్న భూమి ప్రాజెక్టు ప్రతిపాదనలో ఉందా? సదరు ప్రతిపాదిత

పరిశ్రమల ద్వారా వెలువడే కాలుష్యం కారణంగా మేము మా గ్రామంలో నివసించలేని పరిస్థితిలు కూడా ఉత్పన్నం కావని మేము నమ్మడం లేదన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ముఖ్యంగా వృద్ధులు చిన్నపిల్లల ఆరోగ్యం పై తీవ్రప్రభాతం చూసే అవకాశాలు లేక పోలేదన్నారు. మా భూములు అత్యంత సారవంతమైనవని,మేము తరతరాలుగా వ్యవసాయమే వృత్తిగా బ్రతుకుతున్నామని, అలాంటి భూములలో వాణిజ్య,ఉద్యాన పంటలతో పాటు,పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలను పండిస్తూ బోర్లు బావుల ద్వారా వ్యవసాయం చేస్తున్నమన్నారు. రకరకాల పంటలు పండిస్తూ మా కుటుంబాలతో పాటు ఎన్నో వ్యవసాయ కూలీ కుటుంబాలకు కూడా ప్రత్యక్షంగా జీవనోపాధి దొరుకుతుందన్నారు.వ్యవసాయతర అవసరాలకు పరిశ్రమల కోసం సేకరించడానికి నిర్ణయించి ప్రాథమిక ప్రకటన జారీ చేశారు.సదరు భూములపై ఆసక్తి కలిగిన వారిని చట్టంలో సెక్షన్ 15 కింద ప్రకటన వెలువడిన 60 రోజులు లోపు అభ్యంతరాలు పెట్టుకోమని కోరినారు. సదరు సెక్షన్ కింద అభ్యంతరాలు కేవలం మీరు ప్రతిపాదించిన ప్రయోజనం ప్రజాప్రయోజనమా కాదా? ప్రజా ప్రయోజనానికి మా భూమి, అంత భూమి అవసరమా కాదా? సామాజిక ప్రభావం మల్లింపు పైన ఏమైనా అభ్యంతరాలు వంటి విషయాలు సమర్పించాలి కానీ అభ్యంతరాలు

పెట్టాలంటే మాకు ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి వివరాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. మా గ్రామంలో పర్యావరణ ప్రభావ మదింపులో భాగంగా సామాజిక ప్రభావం అధ్యయనం చేయలేదని, సామాజిక అంశాలను సరిగ్గా విశ్లేషించలేదని తెలిపారు. చేపట్టవలసిన సంప్రదింపులు, సామాజిక,ఆర్థిక స్థితిగతుల అధ్యయనం లేకుండా అన్నిటికన్నా ముఖ్యంగా ప్రభుత్వం జారీ చేసిన ప్రాథమిక ప్రకటన చట్ట ప్రకారం చెల్లదని రైతులు దరఖాస్తులో పేర్కొన్నారు.

# వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం పోరాటం

- వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించడం తగదు
- సదాశివపేటలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ
- సీపీఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్




**సదాశివపేట. సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ఎర్రజెండా పార్టీ నాయకత్వన భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు సదాశివపేట సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఆఫీసులో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే చెప్పు చెప్పుకోదగ్గ పోరాటం సాయుధ రహితంగా పోరాటం అన్నారు. 1946 నుండి 1951 వరకు ఐదు సంవత్సరాల వరకు ఈ పోరాటం జరిగిందన్నారు. నైజాం నవాబుకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం ఎర్రజెండా పార్టీ నాయకత్వం ఈ పోరాటం కోసాగిందన్నారు. ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు వీర మరణం పొందారన్నారు. ఈ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచి పెట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలది అన్నారు. దున్నే వాడికి భూమి ఉండాలని నినాదం ఈ పోరాటం నుంచే వచ్చింది అన్నారు. కానీ ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలకు ఎలాంటి సంబంధం లేదు అన్నారు బిజెపి పార్టీ వారు మాత్రం ఈ పోరాటాన్ని మతోన్మాద కోణంలో చిత్రీకరించి ప్రజలకు వాస్తవాలు తెలియకుండా ప్రచారం నిర్వహించడం దుర్మార్గమన్నారు ఈ పోరాటంలో బిజెపి పార్టీ నాయకత్వం ఏ ఒక్కరు కూడా పాల్గొనలేదు పోరాటంలో పాలు గొన్నని వారికి మాట్లాడే అర్హత లేదన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించడం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టడం కోసం బిజెపి ప్రచారం నిర్వహించడం దుర్మార్గమన్నారు. తెలంగాణ ప్రాంతంలో నైజాంకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులని ఊరు వాడ ప్రజలకు తెలుసు అన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితో రాబోయే కాలంలో ప్రజల తరఫున ప్రజా సమస్యల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అనిల్, భూషణం, శ్రీకాంత్, మోహన్, మల్లేశం, దశరథ్, శేఖర్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) - 2026 ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) నుండి ఆదేశాలు అందిన వెంటనే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్ని జిల్లాలు తగిన ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు తావులేకుండా ఈ ప్రక్రియ జరగాలన్నారు. 2002 ఓటరు జాబితాను 2025 జాబితాతో సరిపోల్చుకోవాలని, ఎస్.ఐ.ఆర్ నిర్వహణలో భాగంగా సూపర్వైజర్లు, బి.ఎల్.ఓలకు ప్రత్యేక శిక్షణలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు . 2002లో ఉన్న నియోజకవర్గాల గ్రామాల వివరాలను, ప్రస్తుతం (2025) నియోజకవర్గాల వారీగా ఉన్న




రెవెన్యూ గ్రామాల వివరాలతో సమన్వయం చేయాలని సూచించారు. మ్యాపింగ్‌ను పకడ్బందీగా పూర్తి చేయాలని, రెవెన్యూ మ్యాప్‌ను శుక్రవారం లోపు సమర్పించాలని కలెక్టర్, తహసిల్దార్లకు సూచనలు అందజేయబడ్డాయి. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, ఆర్డీవోలు పాండు, దేవుజ, కలెక్టరేట్ ఏఓ ఆంథోనీ, ఎన్నికల విభాగ పర్యవేక్షకులు విజయలక్ష్మి, వివిధ మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ కే ఎంటర్ప్రైసెస్ & హోమ్ నీడ్స్ షో రూమ్ ప్రారంభం



**చేగుంట సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రంలో ఎన్.కె ఎంటర్ప్రైజెస్ హోమ్ నీడ్స్ షోరూమ్ ప్రారంభించిన పాస్టర్స్ రాజ శేఖర్, కరుణాకర్ఓభల్లోజు, ఎం సి బాబు, సత్యానందం, యెషయా, నతనియేల్, థామస్, జకర్య ఈ సందర్భంగా దైవజనులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ప్రారంభించారు, షాప్ యాజమాన్యం నరేష్,కవితను దీవించారు, అనంతరం మీడియా సమావేశంలో పాస్టర్ రాజ శేఖర్ మాట్లాడుతూ చేగుంట పట్టణ కేంద్రంలో ఇప్పటివరకు ఇలాంటి పెద్ద షోరూం లేకపోవడం వల్ల పట్టణ ప్రజలు దూర ప్రదేశాలకు వెళ్లి తీసుకోవాల్సిన అవసరం ఉండేది, కానీ ఆ అవసరం ఇప్పుడు లేకుండా ఇక్కడి ప్రజలకు దూర ప్రదేశాలకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. మన పట్టణంలో ప్రారంభించడం ఆనంద దాయకమని అన్నారు, అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మసుల శ్రీనివాస్, పిఏసిఎస్ ఛైర్మన్ అయిత రఘురాములు,అయిత పరంజ్యోతి,భాగ్యరాజు కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, సంద్రుగు సతీష్, కొండి శ్రీనివాస్,సిద్దిరాములు,సుధాకర్,వివిధ సంఘ కాపరులు, సీయోను సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వికలాంగుల వితంతువుల పెన్షన్లు పెంచాలి

- ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి




**శివంపేట్ సెప్టెంబర్ 16 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలో మండల వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో వితంతువులు, మరియు వికలాంగులు, వృద్ధాప్య పింఛన్లు, పెంచాలని శివంపేట మండల కేంద్రంలో మండల ఎమ్మార్వో అధికారి కమలాద్రి చారి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వికలాంగుల ఫోరం అధ్యక్షులు బాసంపల్లిస్వామి గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బొడ్డు కుమార్, అధికార ప్రతినిధి అబ్బి గారి నర్సింలు, మరియు మండలంలోని వివిధ గ్రామాల వికలాంగులు వృద్ధులు ఒంటరి స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో పోషన్ భీ.. పడై భీ కార్యక్రమంపై శిక్షణ

**పెద్ద శంకరంపేట్. సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పోషణ్ భీ పడై భీ కార్యక్రమం సోమవారం పెద్ద శంకరంపేట లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.. అంగన్వాడీ టీచర్స్ కు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు జరగనున్నట్లు సిడిపిఓ పద్మలత తెలిపారు.. మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్టు అల్లాదుర్గ్ పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్ల కు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని దీని ముఖ్య ఉద్దేశం అంగన్వాడి కార్యకర్తల సామర్థ్యాన్ని పెంపొందించడం విధులలో నైపుణ్యం పెంపొందించడం, నూతన విద్యా విధానం ప్రకారం సాక్ష్యం 2.0 కేంద్రాల నిర్వహణ తీరు పిల్లల పోషణ ఎదుగుదల సంరక్షణ తల్లిపాల లోపాలు వంటి విషయాలపై అంగన్వాడీలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పుష్ప లత ,శ్రీశైల, భాగ్యమ్మ ఐసిడిఎస్ సిబ్బంది అన్నారం పాల్గొన్నారు..




## రోడ్డుపై దివ్యాంగుల ధర్నా



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :**మండల కేంద్రంలోని మెదక్చేగుంట ప్రధాన రహదారిపై దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం పెద్ద సంఖ్యలో దివ్యాంగులు వచ్చి రాస్తారోకో నిర్వహించారు. వికలాంగులకు ఆరు వేలకు పెన్షన్ ను పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి అమలు చేయడం మరిచిందని తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేదంటే చలో అసెంబ్లీ ప్రకటించి పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోగుల రాజు, మేడి శ్రీనివాస్ గోపాల్, చిప్ప కృష్ణ, దత్తు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మండల ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** మండల విద్యాధికారి పుష్పవేణి అధ్యక్షతన నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయురాలను అలాగే ఉత్తమ సిఆర్పీ ఆంజనేయులు ని సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పుష్పవేని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు..

## మిషన్ భగీరథ నీళ్లు సరిగా సరఫరా చేయాలి

- ఇరిగేషన్ ,మిషన్ భగీరథ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



**నర్సాపూర్ సెప్టెంబర్ 16 (సిరి న్యూస్):**
నర్సాపూర్ నియోజకవర్గంలో చాలా రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు సరఫరా సరిగ్గా లేకపోవడంతో . ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి. సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఎటువంటి నీటి సమస్య లేకుండా చూడాలని ఇరిగేషన్ ,మిషన్ భగీరథ అధికారులకు సూచించారు త్వరగా నీటి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మాజీ నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ అశోక్ గౌడ్ ఇరిగేషన్ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు ట్రైనింగ్



**అందోల్ సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :**అల్లాదుర్గం టేక్మాల్ మండలంలో గల అంగన్వాడి టీచర్లకు పోశం బి పడాయి బి అనే కార్యక్రమం పై మూడు రోజులు ఆహ్వాన కల్పిస్తున్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో నవచేజను0-3 సంవత్సరాల పిల్లలకు ఆధార్ శిలా 3-6 సంవత్సరాల పిల్లలకు మరియు0-3 సంవత్సరాల పిల్లలకు స్క్రీన్ డైజేషన్ తదితర అంశాల గురించి ట్రైనింగ్ ముస్లాపూర్ రైతువేదికల్లో ఈరోజు ఇవ్వడం జరిగింది .ముఖ్యఅతిథిగా సూపర్వైజర్స్ కృష్ణవేణి ,నాగమణి సూపర్వైజర్లు పోషణ్ అభియాన్ టీం మరియు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం పోషణ అభియాన్



- 8వ జాతీయ పోషణ అభియాన్ మాసం కార్యక్రమం విజయవంతం చేయాలి
- పోషణ అభియాన్ లో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములను చేయాలి
- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** ఈనెల 17 నుండి వచ్చేనెల 16 వరకు జరగనున్న ఎనిమిదవ జాతీయ పోషణ అభియాన్ మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ అన్నారు. సోమవారం తన ఛాంబర్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో పోషణ అభియాన్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. - ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు బాలింతలు, కిషోర్ బాలికలు పిల్లలకు పోషకాహారం పోషకాహార తల్లిపాలపై అవగాహన , బిఎంఐ బాడీ మసాజ్ ఇండెక్స్ ని ఎలా నిర్ణయించుకోవాలి తెలియజేస్తూ చక్కెర పదార్థాలు ముని పదార్థాలు తక్కువ తీసుకునే విధంగా అవగాహన కల్పించాలి. పోషకాహార నిపుణులు సహాయం తీసుకుని ప్రతిరోజు ఎన్ని క్యాలరీలు పోశాకహారం తీసుకోవాలి. చిరుధాన్యాలు ఏ విధంగా తీసుకోవాలి , వంటల రూపంలో అవగాహన కల్పించాలి మెప్మా వారితో కలిసి పట్టణాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా అవగాహన కల్పించాలి. జిల్లాలోని కస్తూరిబా పాఠశాలలు, బాలికల వసతి గృహాలు, బాలికల గురుకుల పాఠశాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు రక్తహీనత ఇతర ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందరికీంచాలని ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. పోషణ అభియాన్ కార్యక్రమాన్ని సంబంధిత శాఖల సమన్వయం ద్వారా విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బిడబ్ల్యుఓ లలిత కుమారి, డీఎం అండ్ హెచ్ ఓ నాగ నిర్మల, డిపిఓ సాయి బాబా, జడ్పిసిఓ జానకిరెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ సౌమ్య, జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్ నవీన్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# అభిషేక్ పాటిల్ జన్మదిన వేడుకలు



**సదాశివపేట. సెప్టెంబర్ 15. (సిరి న్యూస్) :** బిఆర్ఎస్ యువ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ తనయుడు అభిషేక్ పాటిల్ కు కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అభిషేక్ పాటిల్ జన్మదిన వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అభిషేక్ పాటిల్ మాట్లాడుతూ తన తండ్రి శివరాజ్ పాటిల్ సమాజంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని, తన తండ్రి మాదిరిగానే తాను కూడా సమాజంలో సేవా కార్యక్రమాలు చేయడంలో ముందు ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గందిగే రాజు, అనిశెట్టి రాజు, అన్మి శెట్టి లడ్డు, బీర్నెల్లి రవణప్ప, కొండాపూర్ సతీష్ ,జలీల్, చింటూ, మోసిన్, కలిగినరేష్, శరత్, గని తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు



**ఉమ్మడి మెదక్ బ్యూరో (సిరి న్యూస్) :** కౌడిపల్లి ఐడబ్ల్యూహెచ్సి బాలికల వసతి గృహంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వచ్చి హాస్టల్ విద్యార్థినిలకు అనారోగ్యంతో ఉన్నవారికి సూచనలు సలహాలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది డాక్టర్ శ్రీకాంత్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ కార్యదర్శిని కలసిన ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, జగదీష్ రెడ్డి, కేపీ వివేకానంద స్పీకర్ కు బిఆర్ఎస్ నిర్ణయాన్ని వెల్లడించారు. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిన పార్టీ మారలేదు అంటున్నారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ సమావేశాలకు వెళ్తూ బిఆర్ఎస్ లోనే ఉన్నామని అంటున్నారు. రాష్ట్ర ప్రజలు అందరూ చూస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు. ఉప ఎన్నికలు రావడం ఖాయం అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు.



# నీట మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

- సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** నియోజకవర్గంలోని నాగల్ గిద్ద, మనూర్ మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సింగూర్ బ్యాక్ వాటర్ నీట మునిగిన పంటలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతికి వినతి పత్రాం అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలోని రెండు మండలాలలో సింగూరు బ్యాక్ వాటర్ ద్వారా వరి, పత్తి, పెసర, మినుము, సోయాబీన్ తదితర పంటలు చేతికి వచ్చే సమయంలో నీట మునగడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేశారని వారికి ఈ పంట చేతికి వస్తేనే చేసిన అప్పులు తీరేవని ఇలా నీట మునగడంతో వారి పరిస్థితి ఆగమ్మగోచరంగా మారిందని ఆయన అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం తరపున నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగల్ గిద్ద మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ ఎంపీటీసీ నందు పటేల్, అశోక్ పాటిల్, శంకర్ పటేల్, సోపన్ పటేల్, వెంకట్ రాజ్య, ఉల్లెప్ప మేత్రి, బాలాజీ, నాందేవ్ తదితరులు ఉన్నారు.



# పట్టణ ఎస్ఐ వినయ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు

**జహీరాబాద్. సెప్టెంబర్.15 (సిరి న్యూస్) :** జహిరాబాద్ పట్టణ ఎస్ఐ శ్రీ వినయ్ కుమార్ గారి జన్మదినం సందర్భంగా ఈ రోజు డబ్ల్యూ హెచ్ఆర్ పిసి బి.దిలీప్,పి మహంతేష్,అశోక్ రెడ్డి,జి.జగన్,లు వారిని శాలువా పులమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..



# కొత్త పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి



**ఆందోల్ సెప్టెంబర్ 15 (సిరిన్యూస్):** ఆందోల్ నియోజకవర్గం లో మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఉప తాసిల్దార్ మధుకర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచుతామని ఇప్పటివరకు ప్రజలకు మభ్య పెట్టుకుంటూ కొత్త పింఛన్లు మంజూరు చేయలేదు. ఎలాగైనా వృద్ధాప్య పింఛను ఇవ్వని ఎడల మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం రాస్తారోకాలు చేపడతామని మాజీ కౌన్సిలర్ ప్రవీణ సంతోష్ అన్నారు . ఈ కార్యక్రమంలో దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిగాచీ పరిశ్రమ బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

- ఒకే విడతలో పూర్తి నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి
- 54 మంది మృతి చెందితే యాజమాన్యంపై ఎందుకు అరెస్ట్ చేయలేదు
- ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి టీజేఏసీ జిల్లా చైర్మన్ వై అశోక్ కుమార్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** సిగాచి పరిశ్రమ ప్రమాదంలో మృతిచెందిన కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని, 54 మంది కార్మికులు మృతికి కారణమైన యాజమాన్యంను వెంటనే అరెస్ట్ చేయలేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ టీజేఏసీ జిల్లా చైర్మన్ వై అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సిగాచి బాధిత కుటుంబ సభ్యులతో కలిసి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, టీజేఏసీ జిల్లా కన్వీనర్ అశోక్ కుమార్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు రహమాన్, హెచ్ఎంఎస్ నాయకులు ఈశ్వర్ ప్రసాద్ కార్మిక ప్రజా సంఘాల నాయకులు కలెక్టరేట్ లో జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిగాచీ పరిశ్రమల్లో ప్రమాదం జరిగి 54 మంది కార్మికులు మృత్యువాత పడి రెండున్నర నెలలు గడుస్తున్న కార్మికుల పూర్తి న్యాయం జరగలేదని అన్నారు.. ఇప్పటివరకు యాజమాన్యం మీద ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు సినిమా టాకీస్ దగ్గర తొక్కిసలాట లో ఒకరు మృతిచెందితే అరెస్టు చేసి జైల్లో పడుతున్నారు కానీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల 54 మంది కార్మికులు చనిపోయి మరో 28 మంది తీవ్రంగా గాయపడి క్షతగాత్రులు గా మిగిలిపోయి జీవచ్ఛవాలుగా పడి ఉంటే యాజమాన్యం మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదు అన్నారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చనిపోయిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయలు క్షతగాత్రులకు 10 లక్షలు పరిహారం నెలరోజులు ఇస్తామని ప్రకటించారు. ప్రకటించి రెండున్నర నెలలు గడుస్తున్న 11 కుటుంబాలకు 46 లక్షలు, మిగతా వాళ్లకు 25 లక్షలు పరిహారం అందించామని అధికారులు చెప్తున్నారు. గాయపడ్డ వారికి యాజమాన్యం ఇష్టానుసారంగా అందజేసిందని అన్నారు. కార్మికుల చనిపోయిన కుటుంబాలకు ఒకే విడతలో నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని గాయపటి వారికి పది లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కార్మికుల పట్ల మానవతా దృక్పథంతో యాజమాన్యం ఆలోచించాలి కానీ కర్కశంగా వ్యవహరిస్తుందని అన్నారు. పూర్తిగా తగ్గేవరకు మెరుగైన వైద్యం అదేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మిక కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ అండగా ఉండి పోరాడుతామని అన్నారు..



# నిమ్జ్ కోసం భూసేకరణ నోటిఫికేషను రద్దు చేయాలి

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** నిమ్జ్ కోసం జరాసంఘం మండలంలోని ఎల్గోయి గ్రామంలో 195 ఎకరాల భూసేకరణకు వేసిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేసుకోవాలనీ డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కి అభ్యంతరాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాం చందర్ మాట్లాడుతూ గ్రామంలో ఎంతో సారావంతమైన బహుళ పంటలు పండే భూములను వ్యవసాయ భూములను పరిశ్రమల పేరుతో అక్రమంగా తప్పుడు రిపోర్టులతో నోటిఫికేషన్లు వేసి రైతులని భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదు అన్నారు. ప్రభుత్వం గతంలో గ్రామములో భూసేకరణ చేసే సందర్భంగా మళ్ళీ మీ భూముల జోలికి రామాని హామీ ఇచ్చిన అధికారులు తిరిగి మళ్లీ నోటిఫికేషన్ వేయడం అన్యాయం. 2013 భూసేకరణ చట్టానికి గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చాప్టర్ 2, 3 రద్దు చేసిన దానినే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అమాలు చేయడం అ ప్రభుత్వనికి ఈ ప్రభుత్వనికి తేడా ఏమిటి అన్నారు. ఎట్టి పరిస్థితిలోను భూములను వదిలేదు అన్నారు.సారవంతమైన బహుళ పంటలు పండే భూములను మినాయింపు ఇవ్వాలని, అందు కోసం వేసిన నోటిఫికేషన్ రద్దు చేసుకోవాలని డిమాండ్ చేసినారు. అధికారులు ఏకపక్షంగా ముందుకు వెళితే ప్రతిఘటిస్తామని అన్నారు. గ్రామంలో గతంలో 1800 ఎకరాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క పరిశ్రమ కూడ పెట్టలేదని అన్నారు. ఈ భూమి ప్రజా ప్రయోజనం కాదని ప్రజా వ్యతిరేకమని అన్నారు.



**పచ్చటి 3 పంటలు పండే భూములను కంపేనిలకు ఇవ్వొద్దు**
**జిల్లా కార్యదర్శి జి. జయరాజు**

నిమ్జ్ కోసం గత బి. ఆర్. యస్. ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని అన్నారు. బి. ఆర్. యస్. ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు 2013 భూసేకరణ చట్టాని అమలు కోసం పోరాడిన వారు ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడ అ విధానాలనే అమలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంనికి చిత్త శుద్ధి ఉంటే 2013 భూసేకరణ చట్టం చాప్టర్ 2,3, యధావిధిగా పెట్టాలని డిమాండ్ చేసినారు. సారవంతమైన బహుళ పంటలు పండే భూములను ఏ విదంగా తీసుకొంటారని అన్నారు. ఇష్టను సారంగా నోటిఫికేషన్ వేసి రైతులను బయపెట్టడం అన్యాయం అన్నారు. రైతులు చేసే పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. రైతులు అధైర్యా ఆధారని అన్నారు. ఈ కార్యక్రమములో రైతులు అంజన్న, దండు. రాములు, యునుస్, ఖైరత్ అల్లి, నారాయణ, మొనప్ప, బిచప్ప, శివన్న, సంగన్న, కిరణ్, గోపాల్, ఎలన్న, నర్సమ్మ, తీర్థమ్మ, లతో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు

# సన్మాన కార్యక్రమం

**రాయికోడ్ మండలం, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** రాయికోడ్ మండలం రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ/బలిజ సంఘం అధ్వర్యంలో, రాయికోడ్ శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర దేవాలయం ఆవరణలో, బుధవారం నాడు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఉంటుంది అని మండల వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం గౌరవ అధ్యక్షులు సింగీతం మడుపతి శంకరయ్య స్వామి మరియు అధ్యక్షులు కర్చల్ దాదువై పవన్ కుమార్ అలాగే ఉపాధ్యక్షులు హస్నాబాద్ జగన్ పటేల్, ప్రధాన కార్యదర్శి ధర్మపూర్ గడిల శివశంకర్ తెలిపారు. మండల ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్స్, ఐదు గ్రామల ఉత్తమ ఉపాధ్యాయులు అలాగే కస్తూర్బా స్కూల్, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్, ప్రైవేట్ పాఠశాలలు కరస్పాండెంట్ లు, అలాగే మండల తహసీల్దార్, ఎంపిడిఓ, ఎంఈఓ , నూతన పోలీస్ శాఖ ఎస్ఐ, మండల కుల సంఘాల అధ్యక్షులకు, మండల స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు, రాయికోడ్ మండల రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ/బలిజ సమాజం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.



# త్వరగా ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- ప్రజావాణికి 27 ఫిర్యాదులు

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, అందిన ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా మొత్తం 27 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులు తమ అర్జీలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డి.ఆర్.ఓ పద్మజ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సమర్పించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితి లోపల పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం ద్వారా ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాముఖ్యతను నిలబెట్టాలని సూచించారు. అలాగే, జిల్లా సంబంధిత సిఎం ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోపల తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి కరాటే పోటీలలో గ్రాండ్ ఛాంపియన్‌గా హాసిని

**పటాన్ చెరు, సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** ముంబై భివండిలో బ్రేవ్ యూత్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆదివారం చీఫ్ ఆర్గనైజర్ రాజారామ్ దేవసాని, అశోక్ దేవసాని ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణానికి చెందిన లక్ష్యం చోటు ఖాన్ కరాటే అకాడమీ ఫౌండర్ మాస్టర్ అనిల్ లో శిక్షణ పొందుతున్న హాసిని బ్లాక్ బెల్ట్ బాలికల విభాగంలో గ్రాండ్ ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. జాతీయస్థాయి గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించిన హాసినికి లెజెండ్రీ గ్రాండ్ మాస్టర్ వీరాచారి, నాగేష్ మల్లూరి, బాల ప్రసాద్ నిజ, మాస్టర్ కేశవ్ గౌడ్, కోచ్ అనిల్ యాదవ్ లు హాసినికి గ్రాండ్ ఛాంపియన్షిప్ ట్రోఫీని అందజేసి అభినందించారు.




# అనారోగ్యంతో పంచాయతీ కార్మికుడు మృతి



**చౌటకూర్ సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** చౌటకూర్ మండలం సుల్తాన్ పూర్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు చంటి సుందరయ్య (56) అనారోగ్యంతో మృతి చెందారు. గత నాలుగేళ్లుగా పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. మూడు రోజుల క్రితం అనారోగ్యానికి గురవడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. మృతుడికి భార్య అనసూయ, ఇద్దరు పిల్లలున్నారు. మృతి చెందిన పంచాయతీ కార్మికుడు సుందరయ్య భౌతికకాయానికి ఎంపీడీవో కె.శంకర్. కార్యదర్శి పావని సోమవారం నివాళులర్పిం చారు. అంత్యక్రియల నిమిత్తం రూ.ఐదు వేలు నగదు అందజేయగా, మాజీ ఉప సర్పంచ్ గుండన్నగారి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గొల్ల మహేశ్, పట్లోళ్ల చెన్నంరెడ్డి, మహేందర్ లు మరో రూ.5,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్మికుడు సుందరయ్య మృతి పంచాయతీకి తీరనిలోటన్నారు.

# నవోదయ సిద్ధు భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రతిభ -2025 అవార్డు



**జహీరాబాద్. సెప్టెంబర్ 15 (సిరి న్యూస్) :** భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రతిభ -2025 అవార్డు అందుకున్న చిక్కుర్తి గ్రామం న్యాల్కల్ మండల్,జహీరాబాద్ వాసి. నవోదయ సిద్ధు గారు జేఎన్టీయూ. విశ్వవిద్యాలం లో కంప్యూటర్ సైన్స్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా 11 సంవత్సరాలు గా అద్భుతమైన ఇంజనీరింగ్ విద్య, బోధనలో అయన చేసిన కృషి నీ గుర్తించి నేషనల్ ఇంజనీర్స్ డే సందర్భంగా హైటెక్స కాన్ఫరెన్స్ హాల్, హైదరాబాద్ లో జరిగిన యాక్ట్ నౌ ఫౌండేషన్ వారు నిర్వహించిన అవార్డు కార్యక్రమం లో భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య -2025 అవార్డు అందుకోవడం జరిగింది.సిద్ధు గారు మాట్లాడుతూ అవార్డు కోసం నన్ను ఎంపిక చేసిన యాక్ట్ నౌ ఫౌండేషన్ చైర్మన్ కేస్ మూర్తి గారికి మరియు రాందేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డా. యోబు సార్ మరియు సంస్థ సభ్యులు అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ అవార్డు నా లో ఇంకా ఎంతో చేయాల్సి ఉంది అని నన్ను ఎల్లపుడు గుర్తు చేస్తా ఉంటది అని తెలిపారు.



# యువత ఆర్థికంగా ఎదగాలి



**రాయికోడ్,సెప్టెంబర్15(సిరి న్యూస్):** యువత ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం కృషితో వ్యాపారాలు, షాపులు ఎంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ తాజమాజి అధ్యక్షుడు అవుసలి ప్రభాకర్ అన్నారు. రాయికోడ్ మండలంలోని సింగితం గ్రామంలో సోమవారం నిర్వాహకులు ఎండి మోహిన్ కు సంబంధించిన కె.జి.యన్ టెంట్ హౌస్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అవుసలి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రయివేట్ రంగంలో ఆర్థికంగా ఎదిగేందుకు నచ్చిన వృత్తి, ఇతర వ్యాపారాలు ఎంచుకుని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు కురుమ, మైనారిటీ నాయకులు సుల్తాన్ సాబ్, నిర్వాహకులు ఎండి మోహిన్, స్థానికులు ఎండి ఖదీర్, ఎండి సద్దాం హుస్సేన్, ఎండి ముక్తార్, ఎండి రఫిక్ తదితరులు పాల్గొన్నారు.